# ఆశాపాశం

"సరిగ్గా తొమ్మిదిన్నరవఅకూ చూసి, వచ్చినా రాకపోయినా బయల్దేరి పోతాను." అని నిశ్చయించుకుని చిన్న మార్కెట్టుదగ్గర నిల్చున్నాను.

తొమ్మిదీ యిరవైఐంది.

"ఇంక మరో పదినిమిషాలే నిల్చోడం." హెచ్చరించుకున్నా, రిస్టువాచీతో చెప్తూన్నట్టు. సెకండ్ల ముల్లు చకచకా తన పని చేసుకుపోతోంది.

తొమ్మిదీ యిరవైఐదు. ఎక్కడా పత్తా లేదు. ఉండబట్టక రోడ్డుమధ్య కెళ్లిచూశా, ఏమూలనుంచైనా రావడమంటూ కనిపిస్తుందేమో నని.

"అబ్బే, కనుచూపుమేరలో అటువంటి శకునమేదీలేదు." ఇంతట్లో గణగణమని, బ్రేకుల్లేవు కాబోలూకచేటె ఖెల్లు కొడుతూ మీదికి వచ్చేస్తున్నాడు సైకిలు రిక్షావాడు. గభాల్న తప్పుకున్నాను. లేకపోతే యీపాటికి కే. జి. హెచ్‌లో ఉండేవాణ్ణే. నేనింకా ఏదో అందామనుకుంటూండగానే

"ఎంత గంటకొట్టినా కదలేటండీ? ఇనిపించటంలేదా?" అంటూ నామీదే తిరగబడ్డం మొదలెట్టాడు. తప్పు మనలోనే ఉండెడంవల్ల వాణ్ణేమీ అనలేక,

"అయినా హిడింబి అమ్మమ్మల్లాగున్న యీ రిక్షాలకి ఎంత వెడల్పైన రోడ్డూ చాలదు." అని నలుగురూ వినేటట్టు గట్టిగా వాడినో నాలుగు తిట్టేసి, రోడ్డుపక్కకి చేరుకున్నా.

వాచీ చూసుకుంటే తొమ్మిదీ యిరవైయేడూ.

"ఏడవమను. ఎప్పటికీ రాకపోతే ఎంతసేపని చూస్తాం." చిరాకెత్తుతోంది. దానికితోడు ఎండలో నిలబడ్డంవల్ల చెమటపోసి మహా చికాగ్గాఉంది. మొహమంటే రుమాల్తో తుడుచుకొంటున్నానుగాని, బుద్ధిగడ్డితిని వేసుకున్న కొత్త బనీనుచేత వీపంతా చిటపటలాడుతూ మీద నోముళ్ళుపోద వేసుకున్నట్లుంది.

"పోనీ వచ్చేదీ రాందీ దూరంనించేనా కనిపిస్తుందేమో అంటే వెధ వ్వంక రోకటీ, రోడ్డు కిక్కడ." ఎదురుగా నాకదే కనబడింది. "మాడగా అష్టావక్రుడెవడో వేసినట్లున్నాడు దీన్ని. కుక్క తోకలా కాకపోతే కాస్త తిన్నగా వెయ్యకూడదూ చేతకాని వెధవ" అని వాణ్ణో నాలుగు పూజ చేసేమ.

నా అర్థంలేని చిరాకుమీద నాకే కోపం వచ్చింది.

## జయంతి రామారావు

నా దౌర్భాగ్యవశంచేత సిటీబస్సు రాకపోతే మధ్య నీ రోడ్డునీ, రోడ్డు వేసిన వాణ్ణీ తిట్టడమేమిటి? అసందర్భం. అయినా యీమాత్రం మనోనిగ్రహం లేకపోతే మానవజన్మ ఎత్తి ఏం లాభం? అసలీ మాట పట్టుదలా లేకపోబట్టే యింతకాలం అనుభవించేను. అందవలసిన నాడు తొందరబడిపోయి యింక మరి వచ్చేదేమిటని బయల్దేరిపోవడమూ, నేనూ నాలుగడుగులు వేసేసరికి బుర్రుమంటూ బస్సు నాపక్కనుంచి వెళ్లిపోవడము శపించినట్టు జరిగేది. అసలు నే రావడానికో పావుగంట ముందుగానే బస్సు వెళ్లిపోయిన రోజున, యింకా వస్తుందేమో అన్న భ్రమతో ఓ అరగంట సేపెక్కువ చూసేవాణ్ణి. ఆఖరుకి, మరో యింత ఆలస్యమయిపోవడమే జరిగేది. అందుచేత యీమారు వచ్చే సూచనయినా లేకపోయినా, తొమ్మిదిన్నరవఅకూ చూసి, తొమ్మిదిన్నర అయింతర్వాత యింద్రుడు వచ్చి చెప్పినా ఆగకుండా వెళ్ళిపోదామనే వజ్రసంకల్పంతో యింటినుంచి బయల్దేరాను. కాబట్టి ఇవాళ

(52-వ పేజీ చూడండి)

అమ్మచెప్పింది—



ఒక రాత్రిలోనే
బ్రూక్ లాక్స్ మిమ్ము చక్కపరుస్తుంది




బ్రూక్ లాక్స కమ్మని రుచి బిడ్డలకు యిష్టముగా ఉంటుంది. అసహ్యమైన రుచిగల యితర మందులవలె కాదు. రాత్రి పండుకొనునపుడు ఒక చిన్న ముక్క యిస్తేచాలు. మీకుగాని, మీ కుటుంబానికి గాని బేది మందు కావలసి వచ్చినప్పుడు ప్రత్యేకంగా బ్రూక్ లాక్స అడగండి! విరేచన బద్ధకం సరిచేయటానికి యిదే సక్రమమైన మార్గము.

వెస్ట్ మినిస్టర్ లేబరేటరీస్ లిమిటెడ్, లండన్ వారి తయారీ.

ఏజెంట్లు:-ఓరియంటల్ మర్కంటైల్ ఏజెన్సీ,
99-ఎ-ఆర్మీనియన్ వీధి, మద్రాసు. O. M. A. 10

## (9-వ పేజీ తరువాయి)

అనుకున్న మాట అక్షరాలా జరిపించి తీరాల్సిందే. ఈ చిరాకు పరాకు లేవీ పనికి రావు, అని హెచ్చరించుకొని రిష్టు వాచీ చూశాను. పెద్దముల్లప్పుడే యిరవై తొమ్మిదో నిముషాన్ని దాటుతోంది "ఇంక నీతో పని లేద"నుకొని సెకండ్లముల్లు మీదికి మరలించా చక్షువుల్ని. కాలమనే టేపుని చుట్టి పారేస్తున్నట్టు చకచకమని శరవేగంతో తిరిగిపోతోంది సెకండ్ల ముల్లు. పదీ, ఇరవై, ముప్పై, నలభై, యాభై అప్పుడే దాటేసింది. సరిగ్గా అరవయ్యోది అంకె దాటేసరికల్లా అడుగు వేద్దామని ఫిజిక్సు ఎక్స్పెరిమెంటేదో ప్రారంభించబోయేవాడిలా చూస్తున్నా. అందులోను కొంచెం ముందుకువంగి, రిస్టువాచీ వంకే చూస్తూ, 'స్టార్ట్' అనగానే పరిగెట్టడానికి సిద్ధంగా ఉన్న రేసు రన్నరు పోజులో నిల్చున్నా.

ఏభైయేడో సెకండు దాటిపోయింది. యాభైతొమ్మిది దగ్గరకొస్తోంది.

హఠాత్తుగా నా చెయ్యి దృష్టిపథంలోంచి తప్పిపోయింది! పక్కనించెవడో దూసుకు పరిగెట్టిపోతున్నాడు. ఇంతట్లో వెనకనుంచి 'బొంయ్' మంటూ హారను వినిపించింది. అనుకోకుండా ఒక్కసారి తిరిగి చూసి వెంటనే వాచీ చూసుకునేసరికి సెకండ్లముల్లు అరవైదాటిపోయి అప్పుడే రెండో సెకండు దగ్గర ఉంది!

ఎక్స్పెరిమెంటంతా పాడయిపోయింది!

"ఇప్పుడేం చెయ్యను? తొమ్మిదిన్నర అయిపోయిందికదా యింకా ఉంటే మాట తప్పిపోయి నట్లవుతుందేమో. పోనీ వెళ్ళిపోదామంటే ఇంతసేపూ ఉండి బస్సు వస్తూంటే యిప్పుడా?"

ప్రతిజ్ఞాపాలనం ముందుకు నెట్టుతోంది. ఆశాపాశం వెనక్కు లాగుతోంది. ఎటు వెళ్ళడానికీ తోచలేదు.

"అయినా ఆ వెధవెవడో సరిగ్గా సమయానికే చెయ్యి తూలగొట్టేశాడు. సిగ్గు లేకుండా అంబోతు కోడిలా రోడ్డుమీద పరిగెడుతూను. ఛీ వాణ్ణించే అయిందిదంతాను. పారిపోయేడుగాని లేకపోతే పట్టుకుని న్యూసెన్సు కేసు పెట్టి డొక్కచించేద్దును." వాడిమీద కోపం అంతా గాలిలో చూపించేను.

"ఇంతకీ యిప్పుడెలాగూ తొమ్మిదిన్నర దాటిపోయింది; బయల్దేరడమూ అయింది కాదు. అంచేత ఈ హారనుమోతేదో చూసేపోదాం" అని నిల్చుండిపోయాను.

చివరకి ఆశాపాశమే గెల్చేసింది.

ఈ మానసిక యుద్ధంతో ఒక మూడునిమిషాలైంది. ఈలోగా మళ్ళీ ఏ శబ్దం వినిపించలేదు.

"కొంపదీసి అది బస్సు కాకుండా పోదుగదా. ఇంతా మాట కూడా..." అని భయపడుతూండేసరికల్లా 'బొంయ్' మని వినిపించింది.

"ఆఁ బస్సే!" ప్రాణాలు కుదుటబడ్డాయి. "అక్కడక్కడ ఆగుతూవస్తోంది కాబోలు. ఈ సిటీ సర్వీసువాళ్ళింతే. దారిలో ఎక్కడ పడితే అక్కడ ఆపేసి మనుషుల్ని ఎక్కించేసుకోవడం, అసలు హాల్టింగులదగ్గర ఖాళీలేదని చెయ్యితిప్పుతూ ఆగకుండా పోతూండడం, ఇదో తమాషైన ఆటలాగుంది వాళ్ళకి. అయినా ఇప్పుడెలా కాదులే. ఎంచేతంటే ఆలస్యాన్ని బట్టి చూస్తే చాలచోట్ల ఆగుతున్నట్లుంది. అంటే ఎక్కువ ఖాళీగా వుందన్నమాట."

నా 'రీజనింగు' నాకే వింతగా అగుపించింది. ఎలాగైతేనేం యీవిధంగా తర్జనభర్జన చేస్తూ పచార్లు కొడుతున్నా.

మళ్ళీ హారను వినిపించింది.

ఆఁ! దగ్గర కొస్తున్నది, వేగంగా రా అమ్మా! తల్లీ! ఇప్పటికే 9. 37 అయిందా, పోనీ ఓ అయిదు నిమిషాలు ఆలస్యంగా వెళ్లినా, ఎటెండెన్సు దక్కించుకోవచ్చు, పాఠం మాటెలా ఉన్నా" అని సర్దుకొని ఎదురు చూస్తున్నా.

మరోకసారి హారను శబ్దంతో బుర్రుమంటూ వంక తిరిగి దర్శన మిచ్చింది, యింతసేపటినుంచి నేను నిరీక్షిస్తూన్న...

"అరి దీని తస్సాదియ్యా! ఇదా యింతసేపూ ఉండుండి కూసింది" అప్రయత్నంగా నా నోటినుంచి మాట లొచ్చేశాయి, ఆపమనడానికి ఎత్తిన చేయి ఎత్తినట్లే ఉండగా.

ఏం చెప్పమంటారు? ఆ వస్తూన్నది సిటీ బస్సు కాదు, మునిసిపాలిటీ చెత్తలారీ!!! ఇందాక అక్కడక్కడ ఆగడం మనుష్యుల్నెక్కించుకుందికి కాదు, చెత్త నెత్తించుకోడానికి. ఛీ ఆశాపాశం ఎంత పనిచేసింది? అయినా యీ సిటీ బస్సు న్నెవడు నమ్మమని చెప్పేడు! దేవుడిచ్చిన కాళ్ళతో హాయిగా నడిచిపోకుండా? బుద్ధి వచ్చింది బాబూ! ఇంక జన్మలో మళ్ళీ యిటువంటి తెలివితక్కువ పని చెయ్యను అని లెంపలేసుకున్నాను.

అప్పటికే తొమ్మిదీ నలభై అయింది. ఇంక జట్కా కట్టించుకున్నా, అది "స్పెన్సరు అప్" ఎక్కేసరికి సూర్యుడూ నడినెత్తిమీది కెక్కుతాడు. అంచేత డబ్బు దండుగే గాని మరేం లాభంలేదు. అయినా యివాళ చేసిన తప్పిదానికి శిక్షగా యీ ఎండలో నడిచి వెళ్లాల్సిందే. ఎలాగా ఫస్టు పిరియడు 'హీటు' పాఠం పోయింది. ఆహీటేదో యీ విధంగా అనుభవించినా కొంత బుద్ధి వస్తుంది, అనుకొని 'దేవుడా గోడా' అని బుర్రమీద రుమాలు వేసుకొని బయలుదేరాను, యూనివర్సిటీకి. ★

## (11-వ పేజీ తరువాయి)

కాని ఎంతకాలమని ఇలా ఇంటివాళ్లతో మాటా మంతీ లేకుండా, ముళ్లమీదున్నట్లు, ఆ ఇంట్లో కాపురం చేయటమో, పున్నయ్యకు అర్థంగాక, చివరికి విసుగెత్తి మరో రెండునెలల్లో ఇల్లు ఖాళీచేసి ఇంకో ఇంట్లోకి మారాడు.

ఇప్పుడు చంద్రమ్మకు హాయిగా వుంది. ఎవరు వచ్చినా ఆ ఇల్లు తనదే అయినట్టు చంద్రమ్మ ముప్ఫయి రూపాయలకు దమ్మిడీ తగ్గితే ఇవ్వడానికి వీల్లేదని చెప్పేది. కాని ఆ చిన్న భాగానికి ఎవరూ ముప్ఫయి రూపాయలు ఇవ్వడానికి ఒప్పుకోలేదు.

పైగా పున్నయ్య కుటుంబాన్ని లేవగొట్టడానికి చంద్రమ్మ ఆంక్షలు విధించినందువల్ల, ఆ ఇంటివాళ్లు మంచివాళ్లు కాదనే పేరు మ్రోగిపోయింది ఊళ్లో.

ఆరునెలలు గడిచినా, పున్నయ్య ఖాళీ చేసిన భాగం ఖాళీగానే వున్నది. చంద్రమ్మ, అందుకు లోలోపల ఎంతో సంతోషిస్తూ, పైకిమాత్రం తోటికోడలుతో - "పోనీయి, ఎవరూ రాకపోతే హాయిగా ఇల్లంతా మనమే వాడుకోవచ్చు. వాళ్ళిచ్చే ముష్టి ఇరవైరూపాయలకీ నానా గోలచేసి ఇల్లంతా పాడుచేస్తారు. ఇప్పుడు చూడు ఇల్లెంత నిశ్శబ్దంగా హాయిగా వుందో, పిల్లల కొట్లాటలు, పేచీలు లేకుండా" అనేది.

చంద్రమ్మ ఆంతర్యం తెలుసుకోలేక ఆమె చెప్పిన మాటలకు 'ఊఁ' కొట్టేది; సుబ్బారావు భార్యా. ★